బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

కాలనీ సంక్షేమ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్,మే 5: దేవుడి పేరుతో ఓట్లు దండుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తున్న ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీ సంక్షేమ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, కౌన్సిలర్లు అయిలయ్య, కీర్తనావిజయానంద్‌రెడ్డి, మంగమ్మ, కవిత, భాగ్యమ్మ, సునీల్, రవీందర్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, అశోక్ గౌడ్, శివకుమార్, జుల్కాదరీ అలీ, శేఖర్, గోపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలి

కడ్తాల్ : ఏక్వాయిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, , మే 5 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంతోపాటు ఏక్వాయిపల్లి గ్రామంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలు ఆగమవ్వడం ఖాయమన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు వీరయ్య, లోకేశ్‌నాయక్, లాయక్‌అలీ, వెంకటేశ్, నాగార్జున్, మధు, బీమ్లా, భిక్షపతి, శ్రీను, శ్రీకాంత్, శ్రీశైలం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని 13 పంచాయతీలతోపాటు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుడు, ఉన్నత విద్యావంతుడైన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎంపీటీసీ దోనాదుల కుమార్, కౌన్సిలర్లు కమతం రాధమ్మ, నేనావత్ సోని, మాజీ సర్పంచ్ కంబాలపల్లి సాలయ్య, మాజీ ఎంపీటీసీ జంగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంగిలి రఘు, సయ్యద్ ఖలీల్, కోట శ్రీనివాస్, కమతం వెంకటయ్య, రూపం వెంకట్‌రెడ్డి, చంద్రునాయక్, ఎంగిలి యాదగిరి, నాయకులు గుజ్జరి గోపి, కొప్పు కుమార్, నరేందర్, సురేశ్, ఆశోక్, బాలరాజు, మహేశ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు : చింతలపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎంపీటీసీ దోనాదుల కుమార్

కొహెడలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ జ్యోతి

తుర్కయంజాల్, మే 5: బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ జ్యోతి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కొహెడలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, విజయ్‌బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

మొయినాబాద్, మే 5 : చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొయినాబాద్, చేవెళ్ల మండలాలకు చెందిన విద్యార్థులు చదువుకున్నారు. 1998-99 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు మొయినాబాద్‌లోని కేతిరెడ్డిపల్లి రెవెన్యూలో ఉన్న హ్యాపీ హోం రిసార్టులో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి నర్సింహులు, మల్లేశ్, పంచమ్‌సింగ్, మల్లారెడ్డి, సునీత, సుజీతాబాయి, రజిని, మీనాబాయి, గీత, మంజుల,గోవింద, అనురాధ, శేఖర్‌రెడ్డి, సుభాశ్‌రెడ్డి, శ్రీను, గీత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపును ఆపలేరు

- క్యామ మల్లేశ్‌కు మద్దతుగా జోరుగా ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించిన గులాబీ శ్రేణులు

ఇబ్రహీంపట్నం రూరల్ : తులేకలాన్, ఎలిమినేడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రమణారెడ్డి, ఎంపీపీ కృపేశ్ తదితరులు

ఇబ్రహీంపట్నం, మే 5 : బీఆర్ఎస్ గెలిస్తే పేద ప్రజల సమస్యలు తీరుతాయని, కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వివరిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, తుర్కయాంజాల్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీల పరిధిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేస్తున్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశాలతో గులాబీదళం ప్రతిక్షణం ప్రజల్లో ఉంటూ బీఆర్ఎస్ గెలిపించటం కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే కష్టకాలం దాపురించింది

ఇబ్రహీంపట్నంరూరల్ : గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మితే కరువుతో పాటు కష్టకాలం దాపురించిందని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేశ్ అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా తులేకలాన్, ఎలిమినేడు గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. సమర్థ నాయకుడు కేసీఆర్ పాలనలో పదేండ్లు సుభిక్షంగా బ్రతికిన ప్రజలు నేడు కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్ట కాలంలో కూడా రైతుల నుంచి వడ్లను కొనడంతో పాటు ప్రతి సంక్షేమ పథకాన్ని కొనసాగించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనాన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, సహకార సంఘం చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగటి నాగమణి, మాజీ సర్పంచ్‌లు యాదగిరి, బీరప్ప, నాయకులు నర్సింహా, యాదగిరి, రాజిరెడ్డి, సత్యం, రమేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లవెల్లిలో..

యాచారం : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీకి ఓటేస్తే దేశాన్ని బడాబాబుల చేతుల్లో పెట్టి సామాన్యుల నడ్డి విరుస్తారని తెలిపారు. బీఆర్ఎస్ గెలిస్తేనే పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపిస్తుందని వివరించారు. కార్యక్రమంలో యాదయ్యగౌడ్, రాములు, కాసాని రవి గౌడ్ తదితరులున్నారు.

పెద్దఅంబర్‌పేట : కుత్బుల్లాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న క్యామ ఆరోనీ

జోరుగా ప్రచారం

తుర్కయంజాల్ : బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు ఓటు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్‌లో బీఆర్ఎస్ నాయకులు మోహన్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు శివకుమార్, వెంకటేశ్, శ్రీను, చంద్రశేఖర్, యాదగిరి గౌడ్, రాజు, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్‌లో..

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ దశరథ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజారీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్రీశైలం, దాసు గౌడ్, బాబయ్య, దయానంద్, శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టే లక్ష్యంగా..

మంచాల : బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెన్నారెడ్డిగూడలో ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెల్లి గోపాల్, మావిల్ల వెంకటేశ్, లక్ష్మణ్ నాయక్, రామావత్ శంకర్, బెల్లి శ్రీశైలం, వంగల సందీప్, జొన్నలగడ్డ వెంకటేశ్, గ్యార జంగయ్య, నిట్టు రాజు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయండి

పెద్దఅంబర్‌పేట : బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తారామతిపేటలో నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రశ్నించే గొంతుక మల్లేశ్‌కు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోశిక నర్సింహా, చేగూరి కృష్ణ, వెంకటేశ్, బండారు బాలయ్య, మధు, సుదర్శన్, యాదయ్య, చేగూరి చంద్రశేఖర్, ఎండీ మతిన్, నరేశ్, రాము, శివరాం, అభిరామ్, నవీన్, భాను, ఉపేశ్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, శనివారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ కుమార్తె ఆరోనీ కృష్ణకాంత్ కుత్బుల్లాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ముద్దం స్వరూపా వీరస్వామియాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంచాల : చెన్నారెడ్డిగూడలో ఇంటింటి ప్రచారం..

యాచారం : నల్లవెల్లిలో ..

తుర్కయాంజాల్‌లో ఇంటింటి ప్రచారం ..

బాటసింగారంలో బీఆర్ఎస్ ప్రచారం

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

అబ్దుల్లాపూర్‌మెట్, మే 5 : బాటసింగారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి లతశ్రీ, ఉపసర్పంచ్ కంది భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కంది ధన్‌సాగర్‌రెడ్డి, నాయకులు ఏసూరి జంగయ్య, ఎర్రవెల్లి ఉమాకాంత్‌చారి, మోడెపు వెంకటేశ్‌గౌడ్, జువ్వి సాయిలు, బొంతల రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి

- గుంపుగా వచ్చి లాక్కెళ్లిన శునకాలు
- స్థానికులు గమనించడంతో దక్కిన ప్రాణాలు

పెద్దఅంబర్‌పేట, మే 5: అది పెద్దఅంబర్‌పేటలోని సూర్యవంశీ కాలనీ. సమయం ఆదివారం ఉదయం దాదాపు 8 గంటలు కావొస్తుంది. ఓ అపార్టుమెంటులోని ఎవరి ఫ్లాట్‌లలో వారు బిజీగా ఉన్నారు. అపార్టుమెంట్ కిందనే ఉండే వాచ్‌మెన్ మూడేండ్ల కుమారుడు రిషి అక్కడే ఒంటరిగా ఆడుకుంటున్నాడు. చుట్టూ ఎవరూ లేరు. ఒక్కసారిగా పదికిపైగా ఉన్న కుక్కల గుంపు రిషిపై దాడి చేసింది. దాదాపు 50 నుంచి 100 మీటర్ల వరకు లాక్కెళ్లాయి. అదే సమయంలో అపార్టుమెంట్లలోని వారితోపాటు పక్కనున్నవారు గమనించి పరుగున వచ్చి కుక్కలను చెదరగొట్టారు. అప్పటికే రిషికి గాయాలయ్యాయి. ఇంకేమాత్రం ఆలస్యమైనా కుక్కలు బాలుడిపై మరింత తీవ్రంగా దాడి చేసేవి. గాయపడిన రిషిని వనస్థలిపురం ఏరియా దవాఖానకు తరలించగా.. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు తీసుకెళ్లినట్టు స్థానికులు తెలిపారు. కాలనీలో చెత్తచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోవడంతోనే కుక్కలు పెరిగాయని చెబుతున్నారు. 20కిపైగా కుక్కలు ఉన్నాయని, చెత్తలోని ఆహారాన్ని తింటున్నాయని, అది దొరకని సమయంలో మనుషులపై దాడులకు దిగుతున్నాయని భయాందోళనకు గురవుతున్నారు. చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్

షాద్‌నగర్‌టౌన్ : కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, నాయకులు

షాద్‌నగర్‌రూరల్, మే 5 : రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 7వ వార్డులోని ఆనంద్‌నగర్ కాలనీలో కౌన్సిలర్లు ఈశ్వర్‌రాజు, వెంకట్రాంరెడ్డి, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో శేఖర్, రాఘవేందర్‌గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : మున్సిపాలిటీలోని 1,11,12,13,14,15వ వార్డుల్లో ఆదివారం వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలుపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ చూడని కరువును కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌ల మాయ మాటలను నమ్మి మరోసారి మోసపోవద్దని, బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈశ్వర్‌రాజు, ప్రతాప్‌రెడ్డి, అంతయ్య, బచ్చలి నర్సింహ, నందీశ్వర్, వెంకట్రాంరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్‌జానీ, నాయకులు జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, చెట్ల నర్సింలు, యాదగిరి, రాఘవేందర్, సాధిక్, అశోక్, రాజశేఖర్, రఘు, మహిమూద్, సుశాంక్, రాఘవేందర్, పాండు, శరత్‌కృష్ణ పాల్గొన్నారు.

కొత్తూరులో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్

కొత్తూరు : కాంగ్రెస్ అమలుకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, బాతుక దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మునిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎండలను సైతం లెక్క చేయకుండా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణయాదవ్, పెంటనోళ్ల యాదగిరి, కౌన్సిలర్లు కొస్గి శ్రీనివాసులు, సోమ్లానాయక్, నాయకులు గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచ్‌లు బ్యాగరి సత్తయ్య, బాల్‌రాజ్, రాజ్యలక్ష్మి, దేశాల జైపాల్, జంగగళ్ల శివకుమార్, దామోదర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, దేశాల భీమయ్య, పంపుల నరసింహా గౌడ్, రవినాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం తప్పదు

షాబాద్: చిన్న సోలీపేట్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు గుణపాఠం తప్పదని జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా షాబాద్ మండలంలోని చిన్నసోలీపేట్, హైతాబాద్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అధిక సీట్లు బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ సూద యాదయ్య, మాజీ సర్పంచ్‌లు బోరాంచ రమ్య, రాంచంద్రారెడ్డి, కావలి మల్లేశ్, కృష్ణాగౌడ్, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, ఎంపీటీసీ మామిడి లత, మాజీ ఎంపీటీసీలు గోపాల్, గజ్జె శంకర్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి దేవేందర్, భూపాల్‌రెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాసానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు

మొయినాబాద్ : బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సురంగల్, అమ్డాపూర్, కాశీంబౌలి, ముర్తుజాగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. మరోసారి మోసపోవద్దని తెలిపారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, సుధాకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు ఎంఏ రవూఫ్, డప్పు రాజు, లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, మీడియా సెల్ మండల అధ్యక్షుడు సుభాష్, యువత మండల అధ్యక్షుడు పరమేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేశ్, మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు అంజయ్యగౌడ్, తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాములు, కర్రోళ్ల భాస్కర్, కమ్మరి యాదగిరిచారి, దర్గ రాజు, ఎండీ మహబూబ్, రామకృష్ణారెడ్డి, ఈగ మహేందర్‌రెడ్డి, సామ నారాయణరెడ్డి, వెంకటేశ్‌యాదవ్, ఆర్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి
- ముగిసిన ప్రీమియర్ లీగ్

విన్నర్, రన్నర్ టీంలతో ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఇతర నాయకులు

కొత్తూరు, మే 5: ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని గూడూరులో గూడూరు ప్రీమియర్ లీగ్ విజేతలకు ఆదివారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఆటలో గెలిచే టీం ఒక్కటే ఉంటుందని, దాని కోసం తీవ్ర పోటీ ఉంటుందన్నారు. ఓటమితో కూడా చాలా నేర్చుకోవచ్చన్నారు. ఓటమి గెలుపునకు పునాది అవుతుందని చెప్పారు. టోర్నమెంట్‌లో మొత్తం 6 టీంలు పాల్గొన్నాయి. ఇందులో గూడూరు జానియర్ టీం విన్నర్‌గా నిలిచింది. మక్త గూడ టీం రన్నర్‌గా నిలిచింది. విన్నర్‌టీంకు రూ. 10 వేల నగదుతోపాటు షీల్డ్‌ను అందజేశారు అలాగే రన్నర్ టీంకు రూ.5 వేల నగదుతో పాటు షీల్డ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బ్యాగరి సత్తయ్య, అంబటి ప్రభాకర్, కాట్నరాజు, రవినాయక్, ఉప సర్పంచ్‌లు దయానంద్‌గుప్తా, దశరత్‌నాయక్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోడి దర్శన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పద్మారావు, జయేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్, రవినాయక్, ఆంజనేయులు, శ్రీరాములు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లోని సురంగల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీ